సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్



విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సత్యారాయణ దర్శించుకున్నారు. ఈఓ శ్రీనివాసమూర్తి, ఈఈ లు శ్రీనివాస రాజు, రాంబాబు పూల మాల వేసి ఘన స్వాగతం పలికారు. కమిషనర్ స్వామి వారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చేయించారు. దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం పలికారు. పిదప ఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, ముత్యాల తలంబ్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బీజేపీతో అంట కాగే పార్టీలకు ఓటడిగే నైతిక హక్కు లేదు

విశాలాంధ్ర - గాజువాక : బీజేపీ పార్టీ తో అంట కాగే పార్టీలకు ఓటడిగె నైతిక హక్కు లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. ఇండియా కూటమి సిపిఎం గాజువాక నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం . జగ్గు నాయుడు నామినేషన్ సందర్భంగా శనివారం పాత గాజువాక కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రం లోని ఎన్డీయే కూటమి , వైసిపి పార్టీలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు నిస్తూ ఎన్నికల బరిలో నిలిచాయని అన్నారు . కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి కి మద్దతు నిచ్చే పార్టీలకు ఓట డిగే హక్కు లేదన్నారు . విశాఖ ఉక్కు కర్మాగారం లాంటి భారీ పరిశ్రమ ను ప్రైవేటీకరించేందుకు కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఈ ప్రయత్నాలను ప్రజలంతా అడ్డుకోవాలని అన్నారు. కాంగ్రెస్ , సిపిఎం , సీపీఐ, ఆఫ్ తో పాటు మరికొన్ని పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడిందని అన్నారు. ఇండియా కూటమి అభ్యరులను గెలిపించి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గుణపాటం చెప్పాలని అన్నారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె స్టాలిన్ మాట్లాడుతూ మే 13 న జరిగే ఎన్నికలు ఎంతో కీలక మని, ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి బల పరచిన అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు . నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఈ పదేళ్లలో దేశం పూర్తిగా సర్వనాశనం అయ్యిందని, అన్ని రంగాల్లో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. దేశం లో అన్ని పరిశ్రమలు మూతపడ్డాయి అని , మరికొన్ని సంస్థలు ప్రైవేటీకరణ దిశగా వెళుతు న్నాయని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి చరమ గీతం పాడి, ఇండియా కూటమి గెలుపుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు . బహిరంగ సభకు ముందు కొత్త గాజువాక నుంచి పాత గాజువాక కూడలి వరకు బారీ ర్యాలీ నిర్వహించారు . ఈ బహిరంగ సభలో ఐద్వా జాతీయ నాయకురాలు పుణ్యవతి , సిపిఎం రాష్ట్ర నాయకులు సి హెచ్ నర్సింగ రావు, విశాఖ పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. సత్యారెడ్డీ, సిపిఎం గాజువాక అసెంబ్లీ అభ్యర్థి ఎం. జ గు నాయుడు, ఏ. ఐ టి యూసి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ, స్టీల్ సీఐటీయూ గౌరవ అధ్యక్షులు జె.అయోధ్యరామ్, సిపిఎం రాష్ట్ర నాయకులు లోక నాదం,బి. గంగారాం , ఆర్.కే ఎస్.వి కుమార్, ఆఫ్ రాష్ట్ర కన్వీనర్ శీరం రమేష్ పాల్గొని ప్రసం గించారు. ఈ సభకు గాజువాక డివిజన్ సిపిఎం కార్యదర్శి ఎం రాంబాబు అధ్యక్షత వహించారు. ఇంకా కార్యక్రమం లో సీపీఐ నాయకులు జి.ఆనంద్, కర్రి వెంకటేశ్వర రావు, అప్పా రీ విష్ణు మూర్తి , పి దుర్గా రావు , సలీం, ఎం రామారావు పాల్గొన్నారు. అనంతరం గాజువాక నియోజక వర్గ సిపిఎం అభ్యర్థి ఎం. జ గు నాయుడు తన నామినేషన్‌ను దాఖలు చేసారు.

ఎన్నికల వ్యయాలను ఖచ్చితంగా లెక్కించాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వ్యయాల వివరాలను ఖచ్చితత్వంతో లెక్కించాలని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు రెంగ రాజన్ పార్లమెంట్ పరిధిలోని శాసనసభ నియోజకవర్గాల సహాయ వ్యయ పరిశీలకులు(ఏఈఓ)లను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల వ్యయాల లెక్కింపుపై విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు రెంగ రాజన్, తూర్పు, దక్షిణం, భీమిలి శాసనసభ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు సౌమ్య పాండే జైన్, ఉత్తరం, పశ్చిమ, గాజువాక, పెందుర్తి శాసనసభ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు ఆక్తా జైన్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో ఉండే అభ్యర్థులు ఖర్చుచేసే ప్రతి పైసా కూడా ఎన్నికల వ్యయంలోకే వస్తుందని, అందువలన వాటిపై ఏఈఓలకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల వ్యయం లెక్కింపులో పనిచేసే బృందాల నుంచి ఎప్పటికపుడు వివరాలు సేకరించాలని, వాటిని సంబంధిత పట్టికల ద్వారా ఎన్నికల వ్యయ రిజిష్టరులో నమోదుచేయాలని సూచించారు. పెయిడ్ న్యూస్ కు సంబంధించిన వ్యయ వివరాలను బి-16 ద్వారా ఎం.సీ.ఎం.సీ తెలియజేస్తుందని, వాటిని కూడా లెక్కించాల్సి ఉంటుందన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేకుండా చేసే వాటిని కూడా పరిశీలించి ఎన్నికల వ్యయంలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ఒకసారి వినియోగించిన సామాగ్రినే మరల మరల వినియోగించుకుంటే వాటని క్షుణ్ణంగా పరిశీలించి వ్యయ రిజిష్టరులో నమోదుచేయాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. స్టార్ క్యాంపెయినర్లతో ప్రచారం నిర్వహించే వ్యయాన్ని పార్టీ, అభ్యర్థి ఖాతాలకు సమానంగా చూపాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అభ్యర్థుల వ్యయాల లెక్కింపుకు సంబంధించి సంబంధిత రిజిష్టర్లలో ఎప్పటికపుడు నమోదుచేసి, ఖర్చుల వివరాలను ఆయా వ్యయ పరిశీలకులకు అందజేయాలని తెలిపారు. ఈ విషయమై పలువురు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో సహాయ వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల పింఛన్ 6 వేలుకు పెంచడం హర్షణీయం : నందవరపు సోములు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ గ్రేటర్ విశాఖ 92 వార్డు, పద్మనాభ నగర్‌లో శ్రీ బాపూజీ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే దివ్యాంగులకు పింఛను మొత్తాన్ని 6 వేలకు పెంచుతామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోవడం, గ్యాస్ ధరలు, ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు నాలుగు ఐదు రెట్లు పెంచడంతో ఇంటి అద్దెలు కూడా విపరీతంగా పెంచడం వల్ల నిరుద్యోగ దివ్యాంగులు బ్రతుకులు దారుణంగా తయారయ్యాయని గత ఐదేళ్లలో ప్రభుత్వం వారిని పట్టించుకోలేదని అలాంటి తరుణంలో చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఇస్తున్న 3,000/- పింఛన్ రెట్టింపు చేసి 6,000/- పింఛన్ ప్రకటించడంతో దివ్యాంగులు హర్షం తెలియజేయడం జరిగిందని అన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేయడానికి ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాపూజీ దివ్యాంగుల సంక్షేమ సేవ సంఘం కమిటీ సభ్యులు సక్కరి అన్నాజీ, ఎం. హరికృష్ణ, రెడ్డి, పార్థన ఉట్టిట్టి, కే. శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి నియోజకవర్గం భీమిలి మండలం తాళ్లవలసలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అద్దాల వెంకట వర్మ రాజు సమక్షంలో వివిధ పార్టీల నుండి సుమారు 300 మంది మహిళలు కార్యకర్తలు కాంగ్రెస్లో చేరారు వారిని వర్మ రాజు పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు తాళ్లవలస గ్రామ ప్రజలు గత ప్రభుత్వంలో చాలా అవస్థలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఎప్పటికీ ఆ కష్టాలు మర్చిపోలేము కనుక తప్పక మిమ్మల్ని గెలిపించుకుంటామని మా ఓటు హస్తం గుర్తుకే వేస్తామని కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమానికి ఏపీసీసీ జనరల్ సెక్రెటరీ కాద మహేష్ వార్డ్ ప్రెసిడెంట్ గౌతమ్ రజనీకాంత్ యుగంధర్ రమణ సీనియర్ నాయకులు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఈవో సువర్ణలతకు అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా ఉప విద్యా శాఖాధికారిణిగా ఇటీవల శ్రీమతి కె.సువర్ణలత పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన దృష్ట్యా ఆమె కార్యక్రమంలో జిప్సా సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల ల గుర్తింపు విషయంలో ఆన్లైన్ సమస్యలను బదిలీ ధృవపత్రం, స్టడీ సర్టిఫికెట్ లేకుండా విద్యార్థులు పాఠశాలలో ప్రవేశం వంటి విషయాలు ఆమె దృష్టి కి తీసుకెళ్లారు. ఆమెను కలసిన వారిలో జిప్సా అధ్యక్షుడు పాలవలస. భాస్కర రావు, కార్యదర్శి గిరీష్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి యమ్.సత్యనారాయణ, త్రినాధ్ తదితరులున్నారు.

ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచిన పంచకర్ల

విశాలాంధ్ర - పరవాడ : పెందుర్తి నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. శనివారం పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కన్నూరు, పెదముషిడివాడ గ్రామాల్లో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ మేరకు పంచకర్లకు అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి సమస్యలను చెప్పుకొన్నారు. వారి సమస్యలు వింటూ పంచకర్ల ముందుకు సాగారు. ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని పంచకర్ల అభ్యర్థించారు. అనంతరం పరవాడ మరిడిమాంబ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమావేశసంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాస వరపు అప్పలనాయుడు, సర్పంచ్ సిరిపరపు అప్పలనాయుడు, నాయకులు కన్నూరు వెంకటరమణ, పైల సన్యాసిరావు మాస్టర్, మోటూరు సన్యాసినాయుడు, బోద్దపు శ్రీనివాస్ కాసులు, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లికి మద్దతుగా జనసేన నేత మూగి శ్రీనివాస్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జనసేన పార్టీ దక్షిణ నియోజకవర్గం నాయకులు మూగి శ్రీనివాసరావు వైసిపి లో చేరారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆయనకు పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. నామినేషన్ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్‌ను కలిసి మద్దతు తెలిపారు. శనివారం జరిగిన నామినేషన్ ర్యాలీ అనంతరం పోలీస్ కమిషనర్ రోడ్డు వద్ద వాసుపల్లిని కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు చెప్పారు. దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి గెలుపు ఖాయమని, అశేష జనవాహిని లో జరిగిన ఈ నామినేషన్ ర్యాలీనే నిదర్శనమని అన్నారు.

అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి మండలం తాళ్లవలస అగ్నిమాపక కేంద్రంలో వారం రోజులుగా జరుగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు ముగిశాయి ఈ వారం రోజులు అగ్నిప్రమాదాలు నుండి ఎలా తప్పించుకోవాలి ఏ జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపైభీమిలి మండలంలోని తదితర ఏరియాల్లో మార్క్ డ్రిల్ నిర్వహించడం జరిగింది భాగంగా ఈ రోజు చిట్టీవలస అగ్నిమాపక కేంద్రంలో పరికరముల ప్రదర్శన మరియు దివిస్ కంపెనీ నుండి సేఫ్టీ ఆఫీసర్ చంద్రశేఖర్ గారు మరియు సురేష్ కుమార్ గారు మరియు ఎంఎఫ్ సి అధినేత నాగరాజు గారు ముఖ్య అతిధులుగా రావడం జరిగింది.

అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ సిపిఐ అభ్యర్థి కామ్రేడ్ అత్తిలి విమల భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు న్యాయ అన్యా యాలు, సరైన ప్రజా సేవకుల్ని గుర్తించి తమ అమూల్య మైన ఓటు వేసి పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులు మాకు ఓటు వేసి గెలిపించండి అని కోరారు.

గడప గడపకు ప్రచారంలో అవంతి

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98వ వార్డ్‌లో భీమిలి వైకాపా అభ్యర్థి ముత్తం శెట్టి శ్రీనివాసరావు గడప గడపకు ప్రచారంలో పాల్గొన్నారు. అడుగడుగునా 98వ వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు అభి మానులు జైజగన్ జై అవంతి రావాలి జగన్ కావాలి అవంతి అంటూ నినాదాలతో హోరెత్తిస్తూ మంగళ హారతులతో సాదర స్వాగతం పలికారు. కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా గడప దగ్గర కు వచ్చి పథకాలు అమలు చేసిన వైసిపి పార్టీ ఫ్యాన్ గుర్తు - అదే మా నమ్మకం మా జెండా రాబోయే ఎన్నికల్లో భీమిలి లో మిమ్మల్ని గెలిపించేందుకు మేమంతా ఓటు వేసే గుర్తు అదే బాబు మాకోసం 5ఏళ్ళు నిలబడ్డావు నీకోసం ఆ ఒక్క రోజు నిలబడతాం గెలిపించుకుంటాం అని ప్రజలు అన్నారు. ప్రచార కార్యక్రమంలో 98వ వార్డు వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అనందపురం : తెలుగుదేశం పార్టీ అధి నేత నారా చంద్ర బాబు నాయుడు జన్మదిన సంద ర్భంగా ఆయన పుట్టిన రోజు వేడుకలను ఆనందపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు అనందపురం మండలం నలుమూలల నుంచి తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ,జనసేన పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, బిజెపి మండల అధ్యక్షులు మీసాల రామ్ నాయుడు, ప్రసాదరావు పట్నాయక్, బలిరెడ్డి మల్లికార్జున, జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అవడం ఖాయం...

45 వార్డు టీడీపీలో చేరికల సమావేశంలో గంటా..

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జగన్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడం ఖాయమని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఏదోలా అధికారం చేజిక్కించుకోవడానికి అడ్డదారులు, అరాచకాలకు సైతం వెనకాడటం లేదని విమర్శించారు. 45వ వార్డు వైసీపీ నుంచి టిడిపిలో చేరిన పలువురికి ఆయన పసుపు కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. భీమిలి వైసీపీ నాయకత్వంపై ఆ పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి నెలకొందని, అందుకే వారందరూ పెద్ద ఎత్తున టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా వైసీపీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని చెప్పారు. జగన్ ప్రచారానికి వెళ్లిన ప్రతి చోటా ప్రజలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారని అన్నారు. జగన్ సిద్ధం సభలకు ఆర్టీసి బస్సులు తరలించడంతో సామాన్య ప్రజానీకం నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో సింగాలమ్మపురం గ్రామ అధ్యక్షుడు చింతల బాబూరావు సహా ఆ గ్రామానికి చెందిన 100 మంది కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో 45వ వార్డు టిడిపి అధ్యక్షుడు భరణికాన రాజు, విశాఖ పార్లమెంటరీ పార్టీ కార్యనిర్వహక కార్యదర్శులు పలిశెట్టి అప్పన్న, వాసుపల్లి రాజు పాల్గొన్నారు.

అండగా ఉంటాను..నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడతాను...ఆశీర్వదించండి

23వ వార్డులో 94 వరోజుకు చేరుకున్న పాదయాత్ర... ఎంవివి ఎన్నికల విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖ తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి,పాటుపడతానని ప్రతి ఒక్కరికి అండగా ఉంటనని పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు 94వరోజు శనివారం మద్దిలపాలెం, గాయత్రి పాఠశాల సమీపం, ఆర్టీసీ డిపో ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్య రెడ్డితో కలిసి పాదయాత్ర నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎంవీవీ మాట్లాడుతూ ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలకి ఇచ్చిన హామీలు మేరకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పేదవాడికి పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు.ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి చేశారన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా 50 శాతం ఉద్యోగ అవకాశాలు ఏపీ సీఎం జగనన్న కల్పించారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఏపీ ముఖ్యమంత్రిగా జగనన్నను మరల ఆశీర్వదించాలని, అలాగే ఇక్కడ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రములో గుడ్ల సత్య రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సీఎం రమేష్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి..అనకాపల్లి దశ దిశ మారుస్తారు

విశాలాంధ్ర - పెందుర్తి : ఎన్డీఏ కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్ నాయుడుకు ఒక్క అవకాశం ఇవ్వండి... అనకాపల్లి నియోజకవర్గం దశ దిశ మారు స్తారని ఆయన సతీమణి శ్రీదేవి భరోసా ఇచ్చారు. సబ్బవరం మండలం, లింగాలతిరుగుడు గ్రామంలో, పెందుర్తి నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త శ్రీనివాస నాయుడు, కో ఇంచార్జ్ బాస్కర్, పార్టీ నాయకులు మాధవి, ఉషా, జోతి తదితరులతో కలిసి శనివారం ఉదయం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కార్మికులను కలిసి రాబోయే ఎన్నికలపై అవగాహన కల్పించారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో వైసీపీ నాయకుల అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. కనిపించిన కొండలు గుట్టలను అడ్డగోలుగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతోనే ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సహకారంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ టీడీపీ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

వాసుపల్లి నామినేషన్!

ర్యాలీలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, మేయర్ హరి వెంకట కుమారి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ నామినేషన్ ర్యాలీ శనివారం కోలాహలంగా సాగింది. ముందుగా జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి దర్శించుకుని పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాన్ని అమ్మవారి పాదాల చెంత ఉంచారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయం, ఆసీలమెట్ట సంపత్ వినాయక ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. కనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి వాసుపల్లి నామినేషన్ ర్యాలీ ప్రారంభమైంది. విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, దక్షిణ పరిశీలకులు శ్రీ వాత్సవ్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కొండరాజీవ్ హాజరయ్యారు. గోశాల ఆసుపత్రి, పంజా జంక్షన్, టౌన్ కొత్త రోడ్ మీదుగా దుర్గా లమ్మ గుడికి వెళ్లి సంప్రదాయం ప్రకారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ బహిరంగ సభలో బొత్స ఝాన్సీ మాట్లాడుతూ నిత్యం ప్రజలలో వుండే వాసుపల్లి గణేష్ కుమార్ కు మద్దతు నిచ్చి అసెంబ్లీకి పంపించాలా ప్రజల ఆశీర్వదించాలని కోరారు. ప్రజలకు మరోసారి సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని దక్షిణ నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. అన్ని వర్గాల ప్రజలకు తాను అండగా నిలుస్తానని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి సతీమణి, కుమారులు వాసుపల్లి సూర్య దంపతులు, వాసుపల్లి సాకేత్, కార్పొరేటర్లు చెన్న జానకిరామ్, కోడిగుడ్ల పూర్ణిమ, తోట పద్మావతి, మేరీ జోన్స్, కోడూరు అప్పలరత్నం, ఏపీ మేకనైజ్డ్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసుపల్లి జానకిరామ్, వార్డు అధ్యక్షులు, ఆలయ చైర్మన్లు డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఆడారితోనే పశ్చిమ ప్రజల సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర - మర్రిపాలెం : పశ్చిమ నియోజకవర్గ ప్రజల సంక్షేమం ఆడారి ఆనంద్ కుమార్ తోనే సాధ్యం అని ఆడారి సతీమణి ఆడారి మాలతి చెప్పారు. 57 వ వార్డు సాకేతపురం -1 లో 57 వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో ఆనంద్ కుమార్ సతీమణి మాలతి, కో అబ్జర్వర్ పేడాడ రమణి కుమారి తో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఓటర్లతో ముచ్చటించిన ఆమె, వారి సమస్యలని సావధానంగా విని, పరిష్కారం చూపారు. ఒక్కసారి అవకాశం కల్పించాలని కోరారు. వార్డులో పలు వీధుల్లో కలియతిరిగిన మాలతికి స్థానిక ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అడుగడుగానా నీరజనాలు అందుకున్నారు. నియోజకవర్గం వర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి, ఓటు వేసి మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి అత్తిలి విమల నామినేషన్‌కు తరలిన నాయకులు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి లో ఇండియా కూటమి అభ్యర్థి అత్తిలి విమల నామినేషన్ శనివారం వేస్తున్న నేపథ్యంలో సిపిఐ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బయల్దేరి వెళ్లిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ బొగ్గు సంక్షోభం నివారణకు చర్యలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం బొగ్గు సంక్షోభం నివారణకు మరియు సురక్షితమైన స్థిరమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి ముడి పదార్థ భద్రతను నిర్ధారించడానికి పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నాతాదికార్లు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ వద్ద చిక్కుకుపోయిన 2 నౌకలను విశాఖ పోర్టుకు మళ్లించామని పేర్నొన్నారు. రెండు ఓడలలో ఒకటి 19.04.2024న విశాఖపట్నం పోర్ట్ లో బెర్త్ చేయబడిందని, బొగ్గు దిగుమతికి కస్టమ్స్ ఫార్మాలిటీలను పూర్తి చేసుకొని రైల్వే వారి సహాయంతో కార్గో (బొగ్గు) కి కొద్ది రోజుల్లో బదిలీ చేయడానికి ప్రయత్నం జరుగుతుందిఅని తెలిపారు. ఈ ప్రత్యేక చొరవ వలన స్టీల్ ప్లాంట్ కు బొగ్గు సంక్షోభం కొద్దిరోజుల్లో తగ్గించబడుతుందని , దీనికి అదనంగా ఇతర వనరుల నుండి సుమారు 40,000 వేల టన్నుల బొగ్గును ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రస్తుత కోల్ సంక్షోభాన్ని పరిష్క రించడంలో దోహద పడుతుందని అదికార్లు అంచానవేశారు. బొగ్గు లభ్యత మెరుగుపడటంతో, దశలవారీగా ఉత్పత్తిని పెంచాలని ఉక్కు యాజమాన్యం యోచిస్తోందని ఇప్పటీ వరకు అందు బాటులో ఉన్న 82,000 వేల టన్నుల లైమ్ స్టోన్ మరియు 2.2 లక్షల టన్నుల కోకింగ్ కోల్‌ను బదిలీ చేయడంపై అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్‌లో నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉందని చెప్పారు. బొగ్గ నాణ్యతలో రాజీలేదు. విశాఖ ఉక్కు నిర్వాహారణ కొరకు బొగ్గనాణ్యతలో రాజీలేదని అదికార్లు స్పష్టం చేశారు. నాసిరకం బొగ్గును మళ్ళీ ఈ క్రింద పేర్కొన్న విషయాలను పునరు ద్ఘాటించాలను కుంటున్నాము ఒక దృఢమైన మరియు పారదర్శకమైన ప్రొక్యూర్మెంట్ విధానం మరియు నాణ్యత నియంత్రణ వ్యవస్థలను కలిగి ఉంది, విశాఖ ఉక్కులో బొగ్గు కొనుగొనులు ప్రాసెస్ విధానంగా నడిచేవి" "వ్యక్తి ఆధారితమైనవి" కాదని పేర్నొన్నారు. టెండర్ల ద్వారా ఆర్డర్‌లను ప్లేస్‌మెంట్ చేస్తుందని తెలి పారు. ఉత్పత్తులు దాని తయారీ ప్రక్రియ యొక్క ప్రతి దశలో కఠినమైన నాణ్యత తనిఖీల కారణంగా దేశీయ మరియు ఎగుమతి మార్కెట్‌లలో ఉత్పత్తులు అత్యధిక నాణ్యతకు ప్రసిద్ధి చెందిందని ఒక సంస్థగా, దాని యొక్క పారదర్శక మరియు నైతిక పద్ధతులు మరియు కార్పొరేట్ గవర్నెన్స్‌కు ఖచ్చితంగా కట్టుబడి ఉందని ఉన్నాతాదికార్లు పేర్నొన్నారు.

In The Court of The III Addl Senior Civil Judge at Vijayawada

E.P. No : 61/2017 in O.S.No : 65/2004

Between :

Kodali Babu Rajendra Prasad ... Petitioner/ DHR

And

SC.Entertainment, Rep by Working Partner B.B.Viswaswara Rao and Others ... Respondants/ JDR's

To ప్రతివాది నెం : 3

Dr.K.Sree Rama Chandra Rao, S/o Late Radha Krishnaiah, Hindu, aged about 86 Years, and GPA Holder of Ravi Kiran, Retd Professor, Resident of 1-1-100/1/3, Plot No. 243, Sectoor-4, MVP Colony, Visakhapatnam.

పై నెంబరు ఇ.పి. ప్రొసీడింగ్స్‌లో మూడవ J.D.Rకు D.H.R పంపిన నోటీసులు, అందకపోవుట వలన పై తెలిపిన కోర్టునందు **ది. 03-05-2024వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు** ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లుకానిచో సదరు ఇ.పి. ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది : 03-05-2024

I.Venkateswara Rao, B.Com, B.L.,
I.Vikram Kumar, B.A, B.L., Advocates,
#29-27-66, Suryanarayana Street,
Suryaraopet, Vijayawada- 520 002.
Phone : 0866-2437267
Cell : 98481 50815, 95023 68338

వైసీపీ అభ్యర్థి కేకే రాజుకు అంబేద్కర్ భవనం మద్దతు తెలుపలేదు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ నాన్ పొలిటికల్, వాలంటరీ, నాన్ ప్రాఫిటబుల్ సంస్థ, ఎలాంటి రాజకీయ పార్టీలకు అనుబంధ సంస్థ కాదని అంబేద్కర్ భవనం అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు కళ్యాణ రావు, జై వి ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. తేదీ 18-04-2024 న కెకె రాజు, ఉత్తర నియోజకవర్గం ప్రచారంలో భాగంగా అంబేద్కర్ భవన్ కు వచ్చి, భవనం నాయకుల సహకారం కోరడం జరిగిందని తెలిపారు. వారికి భవనంలో 3,500 మంది సభ్యులు రకరకాల పార్టీల భావజాలంతో ఉంటారు కాబట్టి వారి అందరి తరపున మద్దతు ప్రకటించడం జరగదని మనవి చేయడం జరిగిందన్నారు. వారిని మర్యాదపూర్వకంగా తెలియ జేసి సాగనంపడం జరిగింది తప్ప ఎలాంటి మద్దతు ప్రకటించ లేదన్నారు. వారి స్వయం ప్రకటిత మద్దతుకు అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ కి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఏ రాజకీయ పార్టీకి మద్దతు ప్రకటించే ఆలోచన అంబేద్కర్ భవన్ నాయకత్వానికి లేదు అని తెలియజేస్తున్నామని వెల్లడించారు.

మహిళా సాధికారత సాధించడమే సెయింట్ ఆన్స్ కళాశాల ధ్యేయం



విశాలాంధ్ర - మల్కాపురం : మహిళా సాధికారతను సాధించడం మరియు సంపూర్ణమైన విద్యను అందించడమే సెయింట్ ఆన్స్ కళాశాల ధ్యేయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన సీనియర్ విద్యార్థినుల వీడ్కోలు సమా వేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ- కళాశాలలో నేర్చుకున్న విలువలను విద్యార్థినులు నిజ జీవితంలో అమల్లో పెట్టాలని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి లక్ష్యాల కోసం నిరంతరం తపించాలని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళా శాల ప్రిన్సిపల్ సిస్టర్ జానీస్ మాట్లాడారు. అనంతరం వివిధ రకాల క్రీడల్లో మరియు సేవా కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులను అందించి వారిని అభినందించారు. సమావేశంలో అధ్యాపకులు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎన్డీఏ కూటమి ప్రచారం

విశాలాంధ్ర - పెందుర్తి : నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా సాగిస్తున్నారు. జీవీఎంసీ 97వ వార్డులో బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ కన్వీనర్ కోనమంగయ్య నాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి పురిజాల బాలసుబ్రమణ్యం, వార్డు అధ్యక్షుడు విటల్ భరద్వాజ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ శనివారం ఉదయం ప్రచారం చేపట్టి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ నాయుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పంచగల రమేష్ బాబులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే జీవీఎంసీ 95 వార్డు పొర్లుపాలెంలో బిజెపి వార్డ్ అధ్యక్షుడు చిట్టిబోయిన శంకర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్ల ధనలక్ష్మి తదితరులు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ఎన్డీఏ కోడ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. జీవీఎంసీ 93 వ వార్డులో టిడిపి కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆధ్వర్యంలో కూటమి నాయకులు కార్యకర్తలు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలను కలిసి కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వస్తాయని తద్వారా వ్యవస్థ బాగుపడుతుందని వివరించారు.

సెంట్రల్ పార్క్‌లో వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ సెంట్రల్ పార్క్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు .వాకర్స్ అసోసియేషన్, జిమ్ అసోసియేషన్, లాఫింగ్ క్లబ్, సభ్యులను కలసి గాజు గ్లాస్ గుర్తుపై తనకు, సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి అయిన భరత్‌కి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పార్క్ పరిసర ప్రాంతాలలో వాకర్స్‌ను, క్రీడాకారులను, వ్యాయామం చేస్తున్న మహిళలను స్వయంగా కలిసి ఓటు వేయాలని కోరారు. యువత దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మీరే అంటూ సెల్ఫీలతో తమ ఆనందాన్ని పంచుకున్నారు . కార్యక్రమంలో జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిన మద్ది రాజశేఖర్ రెడ్డి

మహేష్ బాబు ఫ్యాన్స్ ప్రెసిడెంట్ ,దక్షిణ నియోజకవర్గ కీలక నేత మద్ది రాజశేఖర్ రెడ్డి వంశీకృష్ణ చేతుల మీదుగా కృష్ణ గార్డెన్స్ పార్టీ కార్యాలయంలో జనసేన లో చేరారు. వంశీకృష్ణని అత్యధిక మెజారిటీతో గెలిపించడమే తమ ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో జివిఎంసి 32 వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సీఎం జగన్ బస్సు యాత్ర విజయవంతం చేయండి

మీడియా సమావేశంలో ఉత్తర వైసిపి అభ్యర్థి కె కె రాజు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఆదివారం విశాఖ నగర పరిధిలో ప్రవేశి స్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు కోరారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపి కార్యాలయంలో కెకె రాజు శనివారం ఉదయం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథంలా భావించి ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తిచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన జగన్మోహన్ రెడ్డి మరోసారి ప్రజలలో మమేకమహానికి ఇడుపులపాయ నుంచి శ్రీకాకుళం వరకు మేమంతా సిద్ధం పేరుతో బస్ యాత్ర చేపట్టారని ఈ బస్సు యాత్ర చాలా బాగా విజయవంతంగా జరుగుతుందని ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. ఈ బస్సు యాత్ర ఈ ఆదివారం మధ్యాహ్నం సుమారు గం.4.00 లకు విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రవేశించనుందని కావున ప్రతి ఒక్కరు ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు,జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



విశాలాంధ్ర - భీమిలి : భీమునిపట్నం తగరపువలస మహారాజుపేట ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, లో విశాఖపట్నం, దాని గ్రాడ్యు యేషన్ డేని ఏప్రిల్ 20, 2024న నిర్వహించింది, ఇది అవుట్‌గోయింగ్ గ్రేడ్ 12 విద్యార్థులకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. విద్యార్థులు, వారి తరగతి ఉపాధ్యాయులతో కలిసి వేదిక వద్దకు వెళ్లడంతో రోజు గర్వంగా మరియు ఉత్సాహంతో నిండిపోయింది. ఈ కార్యక్రమం దీపం వెలిగించడంతో ప్రారంభమైంది, ఇది సానుకూలత మరియు వాగ్దానాలతో నిండిన కొత్త ప్రయాణానికి నాంది పలికింది. విద్యార్థుల ఆవాహన నృత్య ప్రదర్శన రోజు కోసం టోన్ సెట్ చేసింది, ఉత్సాహాన్ని పెంచుతుంది మరియు విజయం మరియు వేడుకల వాతావరణాన్ని సృష్టించింది.ఏది ఏమైనప్పటికీ, ఈ సంఘటన యొక్క పరాకాష్ట జ్ఞానం యొక్క కాంతిని పాస్ చేసే ఆచారం. ప్రతి గ్రాడ్యుయేషన్ విద్యార్థి, వారి కుడివైపున కుంచెలతో వారి స్నాతక వస్త్రధారణలో అలంకరించబడి, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులందరి నుండి జ్ఞానం యొక్క ప్రతీకాత్మక కాంతిని పొందారు. .ప్రిన్సిపాల్ శ్రీమతి శైలా భమిడిపాటి హాజరైన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు, విద్యార్థుల అద్భుతమైన విజయాలు మరియు సంస్థకు వారు చేసిన సేవలను ప్రతిబింబించారు. విలువలను పెంపొందించడంలో పాఠశాల పాత్రను ఆమె నొక్కి చెప్పారు. గౌరవనీయులైన ముఖ్య అతిథి శ్రీనివాస్ నూలు, 2019 తరగతికి చెందిన పూర్వవిద్యార్థులు, గ్రాడ్యుయేషన్ పొందిన విద్యార్థులను అభినందించారు మరియు అతని స్వంత ప్రయాణం నుండి అంతర్దృష్టులను పంచుకున్నారు. వాస్తవ ప్రపంచాన్ని నావిగేట్ చేయడానికి అవసరమైన ఆచరణాత్మక జ్ఞానం మరియు నైపుణ్యాలను ఓక్రిడ్జ్ ఎలా సమకూర్చిందో అతను హైలైట్ చేశాడు. విభిన్న కెరీర్ అవకాశాలను అన్వేషించడానికి విద్యార్థులను ప్రోత్సహిస్తూ, సవాళ్లను స్వీకరించడానికి మరియు వారి అభిరుచులను సంకల్పంతో కొనసాగించడానికి వారిని ప్రేరేపించాడు.

ఉత్సాహంగా కాంగ్రెస్ అభ్యర్థి పిరిడి భగత్ నామినేషన్



విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిరిడి భగత్ శనివారం ఉదయం అట్టహాసంగా తన నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం గోపాలపట్నంలోని తన నివాసం నుండి అనకాపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు గుంప గోవింద్ రాజు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బట్ట శంకర్రావు, పెందుర్తి మండల పార్టీ అధ్యక్షుడు ముక్క రామునాయుడు, పార్టీ నాయకులు బయలు పూడి రాంబాబు, శ్రీనివాస్ తదితరులతో కలిసి భారీ ర్యాలీగా పెందుర్తి చేరుకున్న ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శేష శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పెందుర్తి బరిలో ఉన్న ఎన్డీఏ కూటమి, అధికార వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థులు అవినీతి ఆరోపణలలో కూరుకుపోయారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని, ప్రజలు ఆలోచించి తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని రాష్ట్రంలోనూ మంచి ఫలితాలు సాధిస్తామని స్పష్టం చేశారు.

వచ్చే ఏడాది సీఎంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మళ్ళీ పుట్టినరోజుకి చంద్ర బాబుని ముఖ్యమంత్రి గా చూస్తాం అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74వ జన్మదినోత్సవ సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ లోక్ సభ అభ్యర్థి శ్రీ భరత్ అధ్యక్షులు, గండి బాబ్జి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లా డుతూ 74 సంవత్సరాల వయసులో కూడా ఆయన ఉత్తేజంతో ఎన్నికల సమయాన్ని ఎదుర్కొం టున్నారని అన్నారు. ఆయన పోరాటానికి మనమందరం అండగా నిలిచి వచ్చే జన్మ దినోత్సవానికి ముఖ్యమంత్రిగా మనం చంద్రబాబుని చూడాలని అన్నారు. సీత%శీ% రాజు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు. రాష్ట్ర కార్యదర్శులు లోడగల కృష్ణ, పుచ్చా విజయ కుమార్, లీగల్ సెల్ అధ్యక్షులు బత్తి రాజశేఖర్ సీతంరాజ సుధాకర్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

రేవిడి, వెంకటాపురం, పాండ్రంగిలో వైసీపీ ముమ్మరంగా ప్రచారం



విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం రేవిడి వెంకటాపురం మరియు పాండ్రంగి మేజర్ పంచాయతీ లో శనివారం భీమిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు మరియు ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ముందుగా రేవిడి జంక్షన్ లో ప్రచారం చేసి అనంతరం వెంకటాపురం మరియు పాండ్రంగి ప్రచారం నిర్వహించారు . ఈ ప్రచారాల్లో అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రతి పంచాయతీలకు గత ఐదేళ్లలో సుమారు 25 సార్లు వచ్చి ఉన్నానని ప్రతి ఒక్కరు సమస్య గడపగడపకు తిరిగి మరి తెలుసుకున్నానని సాధ్యమైన ప్రతి హామీని నెరవేర్చమని ఇచ్చిన మాటకు కట్టుబడిన మనందరి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాల ద్వారా ప్రతి పేదవాడికి ఎటువంట అవినీతికి తావు లేకుండా పక్షపాతం చూపకుండా లబ్ది చేకూర్చారని అన్నారు .మూడోసారి నన్ను దీవించి ఎమ్మెల్యేగా గెలిపిస్తారని ప్రార్థించారు. ఎలక్షన్ లో తప్ప కనీసం ఆ పార్టీ నాయకులు కూడా అపాయింట్మెంట్ ఇవ్వని గంటా శ్రీనివాసరావు మాయమాటలు నమ్మవద్దని ఎన్నికల్లో ప్రతి ఒక ఓటర్ మహాశయులు ఆలోచించి ఓటు వేయాలని ఆయన అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ ఇప్పటివరకు సోదరులు అవంతి అన్నా మీకు అందుబాటులో ఎలా ఉన్నారో నేను కూడా మీ ఇంటి ఆడబిడ్డగా మీ అందరిలో ఒక మనిషిలా మీ కష్టసుఖాల్లో తోడు ఉంటానని ఈ ప్రాంతాలను అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలతో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు .చివరికి కరోనా టైం లో కూడా ప్రజల యోగక్షేమాలను పట్టించుకోలేని టిడిపి వారిని నమ్మవద్దని ఎన్నికల సమయాల్లో కల్లబొల్లి కబురులు చెప్పి లేనిపోని ఆశలు చూపెడతారని ప్రతి ఒక్కరూ మీకు మంచి జరిగితేనే మా పార్టీకి ఓటేసి మమ్మల్ని ఎన్నుకోవాలని ఆమె అన్నారు.

మూడో రోజు అదే జోరు...

విశాఖ పార్లమెంటుకు మూడో రోజు 2 నామినేషన్లు..

ఆరు అసెంబ్లీ స్థానాలకు 14 నామినేషన్లు..



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గం స్థానానికి మూడో రోజు 2 నామినేషన్లు దాఖలయ్యాయి. పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున శనివారం తన ఛాంబరులో అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించారు. సమాజ్ వాదీ పార్టీ తరఫున జాలాది విజయ కుమారి, ప్రజాప్రస్థానం పార్టీ నుంచి తోట వెంకట సాయి ముకుంద్ తమ నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారికి అందించారు. కాగా పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి పొలమరశెట్టి సత్యవతి, నభ భారత నిర్మాణ సేవా పార్టీ నుంచి చింతాడ సూర్యం, స్వతంత్ర అభ్యర్థి వడ్డి హరి గణేష్ రెండో సెట్ నామినేషన్లు వేశారు. సంబంధిత పత్రాలను జిల్లా ఎన్నికల అధికారికి తన ఛాంబరులో సమర్పించారు. ఇప్పటి వరకు విశాఖపట్టణం పార్లమెంటు స్థానానికి 11 నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మూడో రోజు శనివారం 14 నామినేషన్లు దాఖల య్యాయి. ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో ప్రజా ప్రస్థానం పార్టీ నుంచి తోట వెంకట సాయి ముకుంద్ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కార్యాలయంలో ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. దక్షిణ నియోజకవర్గంలో భారతీయ రాష్ట్రీయ దళ్ పార్టీ నుంచి గుంటు దుర్గాప్రసాద్ ఒక సెట్, వైకాపా నుంచి వాసుపల్లి గణేష్ కుమార్ మూడు సెట్లు, స్వతంత్ర అభ్యర్థి జె. బిపిన్ కుమార్ జైన్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సమర్పించారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలో నభ భారత నిర్మాణ సేవా పార్టీ నుంచి చింతాడ సూర్యం రెండు సెట్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి గొంప త్రివేణి, గొంప గోవింద రాజు ఒక్కో సెట్, సమాజ్ వాదీ పార్టీ నుంచి గుంపుల శరత్ బాబు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. పశ్చిమంలో బహుజన్ సమాజ్ పార్టీ నుంచి అతుకంశెట్టి రామచంద్రరావు రెండు సెట్లు, సీపీఐ నుంచి అత్తిలి విమల మూడు సెట్లు, గాజువాక నియోజకవర్గంలో ప్రజాశాంతి పార్టీ నుంచి కిలారి ఆనంద్ (కె ఏ పాల్) ఒక సెట్, సీపీఐ(ఎం) నుంచి మరడాన జగ్గునాయుడు రెండు సెట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జనవాహిని పార్టీ తరఫున చోడవరపు శంకర్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి తన కార్యాలయంలో సమర్పించారు. పెందుర్తి నియోజకవర్గ పరిధిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి భగత్ పిరిడి రెండు సెట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి తన కార్యాలయంలో అందించారు. భీమిలి నియోజకవర్గ పరిధిలో శనివారం ఎవరూ కూడా నామినేషన్లు దాఖలు చేయలేదు.

వైసీపీకి ప్రజలే స్టార్ క్యాంపైనర్లు : గుడివాడ అమర్నాథ్



విశాలాంధ్ర - గాజువాక : వైసీపీకి ప్రజలే స్టార్ క్యాంపైనర్లు అని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంస్కరణలను చూసి అనేకమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, రాష్ట్ర పరిశ్రమగా శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ చెప్పారు.కార్పొరేటర్ భూపతి రాజు సుజాత, భూపతి రాజు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు మహి ళలు శనివారం అమర్నాథ్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో రెండేళ్ల పాటు వ్యవస్థలన్నీ స్తంభించి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు వైద్యపరంగా సేవలు అందించారని, అప్పుడు కూడా పేదలను ఆదుకున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో ప్రజలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలే స్టార్ క్యాంపైనర్లుగా ప్రచారం చేయాలని అమర్నాథ్ కోరారు. ఈనెల 24వ తేదీన తన నామినేషన్ వేస్తున్నానని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో పార్టీ గెలిస్తే మళ్లీ పేద ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందుతాయని రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందు తుందని అమర్నాథ్ చెప్పారు. ప్రజల అభీష్టాలను గుర్తించి, స్థానిక సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతూ మేనిఫెస్టో ఉంటుందని ఆయన తెలియ జేశారు. మరొక 20 రోజులు పార్టీ కోసం కష్టపడితే, ఐదేళ్లపాటు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దేవన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కార్పొరేటర్ భూపతి రాజు సుజాత మాట్లాడుతూ అమర్నాథ్ విజయానికి తాము సహకరిస్తామని మాటిచ్చాం.. ఆ మాట మీద నిలబడతాం.. ఇందులో ఎటువంటి సందే హాలకు తావు లేదని స్పష్టం చేశారు.భూపతి రాజు శ్రీనివాసరాజు మాట్లాడుతూ పార్టీ విజయం ఈ వార్డులో ప్రత్యేక కమిటీలను వేసామని వారంతా త్వరలోనే ఇంటింటి ప్రచారానికి వెళతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిలో డి.ఈశ్వరమ్మ, జి.సాయి, జి.హిమబిందు, కే.రమాదేవి, పి.లక్ష్మి, డి.అనిత, లక్ష్మి ,బి.అరుణ పి.పద్మ వి.వరలక్ష్మి సిహెచ్.నూకరత్నం, ఎ. నూకరత్నం వి.మంగ దేవి కే.సూర్యవేణి యు.లక్ష్మి ఈ.అప్పలకొండ ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గొరుసు సత్యం రెడ్డి, పాల అప్పల రెడ్డి, కంది పైడినాయుడు, వి రామకృష్ణ రాజు, మూల ధనంజయ్, బ్రహ్మానంద రెడ్డి, మంగ రాజు, సత్య నారాయణ, రాము నాయుడు, నాగరాజు, గీత, సత్య నారాయణ రెడ్డి, అప్పారావు, భగవాన్, ప్రసాద్ పాల్గొన్నారు.

పుట్టిన ఊరికి సేవ చేసే అవకాశం కల్పించండి : ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ



విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖ పట్టణం అభివృద్ధితో పాటు, జిడిపి వృద్ధి రేటు పెరగడంలో ఆర్యవైశ్యుల పాత్ర గణనీయంగా ఉందని వైయస్ఆర్ కాంగ్రెస్ విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. శనివారం ఉదయం జగదాంబ సెంటర్ లోని ఒక ప్రైవేటే హోటల్ లో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. రాజకీయాల్లో వివిధ పదవులకు ఎన్నికై, తాను మెట్టినింట సేవ చేశానని, ఇప్పుడు పుట్టినిల్లైన విశాఖకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. అందుకోసం సహకరించాలని కోరారు. వర్తక, వాణిజ్య రంగాల్లో విశేషమైన ప్రజ్ఞా పాటవాలు కలిగిన వైశ్యులు పేదల పక్షాన నిలబడుతూ ఆపన్నులను ఆదుకునేందుకు ఎప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. వారు ఎదుర్కుంటున్న సమస్యలపై తనకు అవగాహన ఉన్నదని, గతంలో పార్లమెంటు సభ్యురాలుగా పలు అంశాల పరిష్కారానికి కృషి చేసానని గుర్తు చేశారు. ముఖ్యంగా యూరోపినియన్ ఒప్పందం, మన వాణిజ్యపరమైన ప్రయోజనాలు కాపాడుకునే అంశాల్లో చాలా గట్టిగా వ్యవహరించానన్నారు. పలు కీలకమైన బాధ్యతలు నిర్వహించిన ప్రస్తుత విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ కూడా సమస్యల పరిష్కారంలో చొరవ చూపారన్నారు. దేశీయంగా ఉత్పతి అయిన వాటి కంటే, తక్కువ ధరలకు చైనా ప్రొడెక్టులు లభిస్తున్న తరుణంలో చైనా వస్తువులపై నిషేధం విధించేలా వత్తిడి తెచ్చానన్నారు. విశాఖ పట్టణం గ్రోత్ సిటీగా గుర్తింపు పొందడంలోనూ, అభివృద్ధికి సూచికైన జిడిపి లో గణనీయమైన వృద్ధి రేటు సాధించడంలోనూ వర్తక వాణిజ్య రంగాలకు చెందిన వారే కీలక భూమిక పోషించారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. వీటితో పాటు చిరు వ్యాపారులకు సంబంధించిన సమస్యలపై కూడా గతంలో అనేక వేదికలపై తాను ప్రస్తావించానని, వాటి పరిష్కారానికి కూడా తాను చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. విజన్ విశాఖ ప్రణాళికతో మన అందరి విశాఖపట్టణ రూపురేఖలన్నీ మారిపోతాయని అటువంటి అభివృద్ధి కోసం వైయ్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరినీ గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పార్లమెంటు అభ్యర్థిగా తనను, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా పార్టీ గెలుపునకు సహకరించాలని ఆమె వారిని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అందుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి, ఆర్యవైశ్యుల ప్రయోజనాలను కాపాడటానికి జగన్ చూపిన చొరవను అభినందించారు. ఈ సందర్భంగా తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నల్లూరి నూకరాజు, వంకాయల రాంగోపాల్, డాక్టర్ రామ్మూర్తి, సత్తివరపు సతీష్ పాల్గొన్నారు.

సంక్షేమ సారధి జగనన్నను మరలా ఆశీర్వదించండి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ18 వ వార్డ్ వాసవానిపాలెం, మూల పాలెం, ఎం.పి కాలనీ సెక్టర్ 10 ప్రాంతాల్లో పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గడపగడపకు వెళ్లి ఏపీ జగన్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు స్థానికులకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని తెలిపారు.. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర, రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రోజువారి ఆహారంలో పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రజలు రోజువారి తీసుకునే ఆహారంలో పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి సూచించారు. మాట్లాడుతూ సీజన్లు మారుతున్న వేళ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటానికి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారంపై దృష్టి పెట్టడం ముఖ్యమన్నారు. రోజువారీ భోజనంలో బాదం, సీజనల్ పండ్లు, కూరగాయలు వంటి సహజమైన ఆహారాలను జోడించడం వల్ల అనారోగ్యాలను ఎదుర్కోవడానికి శరీరానికి అవసరమైన అదనపు శక్తి లభిస్తుందన్నారు. రోగనిరోధక శక్తిని పెంపొందించే నాలుగు సహజ ఆహారాలు ప్రధానంగా తీసుకోవాలన్నారు. బాదంపప్పులు, సిట్రస్ పండ్లు, వెల్లుల్లి, ఆకు కూరలు ఆహారంలో భాగమయ్యేలాగా చూసుకోవాలన్నారు. బాదంపప్పులలో విటమిన్ ఇ, జింక్, ఫోలేట్, ఐరన్ వంటివి ఉంటాయన్నారు. రోగనిరోధక పనితీరుకు మెరుగుపరచడంలో ముఖ్యమైన పోషకాలుగా ఇవి ఉపయోగపడతాయన్నారు.

గంభీరంలో గడపగడపకు వైసీపీ ఎన్నికల ప్రచారం



విశాలాంధ్ర - ఆనందపురం : ఆనంద పురం మండలం గంభీరం గ్రామపంచాయతీ బోయపాలెం పరిధిలో వైసిపి మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా ప్రతి ఇంటింటికీ తిరిగి జగన్మోహన్ రెడ్డి అందించిన పథకాలు, అభివృద్ధి గురించి ఓటర్లకు వివరించి రేపు జరగబోయే ఎన్నికల్లో భీమిలి శాసనసభ అభ్యర్థి అవంతి శ్రీనివాస్, పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ ఇరువురికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ, నర్సింగరావు, కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

11 రోజుకు చేరిన ఆదాని గంగవరం పోర్ట్ కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఆదాని గంగవరం పోర్ట్ లో కార్మికుల ఆందోళన 11 రోజు కొనసాగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు గారు కార్మికుల వద్దకు చేరుకుని కార్మికులకు మద్దతు తెలియ జేశారు ఆయన మాట్లాడుతూ పోర్టులో ఆదాని ఒక సంవత్సరంలో 800 కోట్ల రూపాయలు నికర లాభాలు సంపా దించాడంటే అది కార్మికుల చమటేనని ధ్వజమెత్తారు. ఈ యాజమాన్యం పోలీ సులు మాట గాని కలెక్టర్ మాట గాని అధికారులు మాట గాని వినడం లేదని అటువంటి యజమాని మెడలు వంచకపోతే ఐఏఎస్లు ఐపీఎస్లు ఎందుకని ప్రశ్నించారు. 11 రోజులుగా కోర్టులో ఏ యాక్టివిటీ నడవకపోతే దానికి బాధ్యత యాజమాన్యమే వహిం చాలన్నారు. ఓట్లప్పుడు ఎన్నిక లప్పుడు ప్రజా ప్రభుత్వం మీకోసమే ఉన్నామని చెప్పిన నాయకులు కార్మికుల ఉద్యమాన్ని బలపరచడానికి ఎన్నికలు కోడ్ ఉందని చెప్పడం సిగ్గుచేటు అన్న సిగ్గుచేటు అన్నారు. నిర్వాసితులు భూములు ఇచ్చారని సముద్రం ఇచ్చారని సర్వస్వం కోల్పోయి ఇక్కడ ఉద్యోగాలు చేస్తుంటే కనీసం బతకడానికి కూడా తగిన జీతాలు చెల్లించక పోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులతో చర్చలు జరిపి కార్మికుల కోర్కెలు అంగీకరించి సమస్యను పరిష్కరించాలని, కనీస జీతం 36000 తో పాటు మెడికల్ సౌకర్యాలు ఇతర సమస్యలు పరిష్క రించాలని కోరారు. పోర్టు స్తంభించడం వలన వచ్చిన నష్టానికి దుష్ఫలితాలకు యాజమాన్యమే బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే లోకనాదం సిఐటియు జిల్లా అధ్యక్షులు కేఎం శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు కొరివి అప్పలరాజు గంటిపిల్లి అమ్మోరు వాసుపిల్లి ఎలాజి ఉపేంద్ర కదిరి సత్యానందం కదిరి సత్తయ్య నొల్లి స్వామి నూకరాజు మాద అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అమేజాన్ ఫ్యాషన్ స్ప్రింగ్-సమ్మర్ '24 కలక్షన్‌తో కొత్త సీజన్‌ను అనుసరించండి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : అమేజాన్ ఫ్యాషన్ అత్యంతగా ఊహించిన స్ప్రింగ్ సమ్మర్' 24 కలక్షన్ తో మళ్లీ వచ్చింది. కొత్త కలక్షన్ ఆకర్షణీయమైన రంగులు, చిక్ డిజైన్స్ వున్నాయి. స్టోర్ లో ప్రముఖ ఫ్యాషన్ సౌందర్య బ్రాండ్స్ లో 1000 కి పైగా స్టైల్స్ ఉన్నాయి. ఫన్ ఫ్లోరల్స్, గ్రాఫిక్ ఎడిట్స్, స్టైలైజ్డ్ బాటమ్స్, వేసవి మిడీస్ నుండి వ్యాయామం చేయడానికి అవసరమైనవి, స్ట్రాపీ స్టైల్స్, ఓవర్ సైజ్డ్ ఎడిట్స్ వరకు వివిధ స్టైల్స్ ను అందిస్తోంది. సమ్మర్ ఆఫ్ లవ్, ఇండీ సమ్మర్, హెరిటేజ్ గెట్ అవే బీచ్ డ్రీమ్, ఎక్స్ ప్లోరర్ క్లబ్, లాస్ట్ రిసార్ట్ వంటి ఎంపికలతో పూర్తి వేసవి అంతటా స్టేట్మెంట్ చేయండి. చిక్ కట్స్, బోల్డ్ ఫ్లోరల్స్, ఫిట్ ఫ్లేర్ డ్రెసెస్, మాక్సీ స్కర్ట్స్, వేసవి బ్రాలెట్స్, డెనిమ్ డ్రెసెస్, ఇన్-వోగ్ యాక్ససరీస్, చిక్ వాచెస్, ట్రెండీ హ్యాండ్ బ్యాగ్స్, కలర్-పాప్ టీ-షర్ట్స్, కాజువల్ షర్ట్స్, ఫ్యాషన్-ఫార్వర్డ్ స్నీకర్స్, ట్రావెల్ మస్ట-హేవ్స్, సుస్థిరమైన స్కిన్ అండ్ హెయిర్ కేర్, రంగుల ఐ పలెట్స్ ఇంకా ఎన్నో అమెజాన్ ఫ్యాషన్ స్టోర్ ల అందుబాటులో ఉన్నాయి.